# పరలోకము నుండి ప్రేమకథ

నిన్ను ప్రేమించే దేవుడు పరలోకములో ఉన్నాడు. తన కుమారునిగా తన కుమార్తెగా నిన్ను పిలుస్తున్నాడు. నీ హృదయమును తెరచి ఆయనను ఆహ్వానిస్తే నీ జీవితము మార్పునొందినదిగా నిత్యము ఉంటుంది. ఈ దినాన శాశ్వతమైన జీవంతో ఆయన బిడ్డగా రూపొందించబడతావు. ఈ దినము నుండి నీవు రాకుమారుడు, రాకుమార్తెగా అవుతావు ఈరోజు దేవుడు నీ హృదయములోనికి వచ్చి తన ప్రేమను తన శాంతిని, సంతోషాన్ని ఇవ్వగలడు.

బైబిల్ అనేది ఎవ్వరూ ఎప్పుడూ చెప్పని ఒక గొప్ప ప్రేమ కథ ఇది పరలోకము నుండి ఉన్న ప్రేమ కథ.

బైబిల్ చెప్తుంది – ఆది యందు దేవుడు భూమిని ఆకాశమును సృష్టించాడు. మన దేవుడు నిజమైన దేవుడు ఆయన విశ్వాన్ని సృష్టించాడు. – సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములను, భూమిని అందు చలిస్తున్న సకల ప్రాణులను సృష్టించాడు. తర్వాత ఈ భూమిని మనకు ఒక ఇల్లుగా సృష్టించి మనలను తన స్వరూపమందు సృష్టించాడు. నీవు ఆయన రూపము నీవు ప్రాముఖ్యమైన వాడవు.

ఆయన ఎవరో నీవు తెలుసుకోవాలని దేవుడు ఆశపడుచున్నాడు. తనకు తాను బైబిల్ ద్వారా తెలియపరుస్తున్నాడు. ఆయన మంచివాడని, పరిశుద్ధుడని చెప్తుంది. దేవునిలో ఏ చెడులేదు. తనలో ప్రతీ కోణము మంచిదే. ఆయన సత్యవంతుడు, మంచివాడు, న్యాయాధిపతియై అన్నింటికంటే ప్రేమా స్వరూపి అయిన దేవుడు.

మొట్ట మొదటి మానవులైన ఆదాము, అవ్వలను దేవుడు సృష్టించి వారిని ప్రేమించడానికి, వారు ఆయనను ప్రేమించుటకు ఏర్పాటు చేసుకున్నాడు. భూమి మీదనున్న ప్రతి దాని మీద అధికారం వీరిరువురికి ఇచ్చాడు. వారిని రాజు, రాణీగా ఈ లోకంలో ఉంచాడు. వారిని అందమైన వనంలో ఉంచి, ప్రేమించి, భూమిని నిండించి అభివృద్ధి పొందించమని చెప్పాడు. సమస్తము మంచిగా ఉంది.

కానీ ఒక దినాన ఆ వనంలో భయంకరమైనది సంభవించింది.

ఏమి జరిగింది? దేవునికి ఒక శత్రువు ఉన్నాడు. ఈ శత్రువు ఒకప్పుడు దేవదూతగా ఉండి తిరగబడి సాతానుడయ్యాడు. వాస్తవంగా ఈ సాతానుడు దూతగా ఉన్నప్పుడు సకల సౌందర్యం, శక్తిగలిగినట్లుగా సృష్టించాడు. మంచిగానే

ఉండి కేవలం సౌందర్యం వలన హృదయంలో గర్వించి దేవున్ని ఆరాధించలేదు. దేవునికి వ్యతిరేకమైపోయి తనకు తాను దేవునిగా అవ్వాలను కొనగానే దురాత్మగా మారిపోయింది వెంటనే దేవుడు పరలోకము నుండి త్రోసివేసాడు.

ఆదామును అవ్వను సృష్టించిన తర్వాత సాతాను ఏదేను వనములోనికి ప్రవేశించాడు. దేవునికి వ్యతిరేకంగా ఆదామును, అవ్వను తయారు చేసాడు. దేవునికి అవిధేయులుగా అవ్వడానికినీ మరియు పాపము చేయడానికి శోధించాడు. వారు అదే రీతిగా ప్రవర్తించారు. ఆదామునకును, అవ్వకును స్వంత చిత్తమును అనుగ్రహించాడు. గనుక ఒక నిర్ణయమును తీసుకోవడానికి గానీ, మంచీ, చెడును నిర్ణయించే సామర్థ్యం ఇవ్వబడింది. దేవుని మాటను ఎప్పుడైతే మీరి ఉన్నారో పాపముకు బానిసలయ్యారు. మంచి నుండి చెడుకు మార్చే ఆధ్యాత్మీక రోగమే పాపము అవ్వ, ఆదాముతో నిండిన వారుగా అయ్యారు. ఇదే రోగం లోకాన్నే నింపి వేస్తుంది. అందుచేతనే అబద్ధం ఆడుతున్నారు. దొంగిలిస్తున్నారు. ఇతరులను గాయపరుస్తున్నారు. ఒకరి నొకరు చంపు కొనుచున్నారు.

ఒక భయంకరమైనది సంభవించింది. దేవుని ఆశీర్వాదముతో అవ్వ, ఆదాములు సృష్టించబడి, పాపము చేసిన తర్వాత శాపము వారి మీదికి వచ్చి తద్వారా లోకమంతయును వ్యాపించింది. రోగము, వ్యాధి, మరణము, పేదరికము ఈ లోకములోనికి వచ్చింది. ఇప్పుడు రాణి, రాజు స్వాస్థ్యము అనేది మానవ ప్రపంచం కోల్పోయి బానిసలుగా అయిపోయారు. మానవరాశి అంతయు పాపమనే రోగముతో బంధించబడి శాపము క్రింద జీవించవలసి వచ్చింది. మానవరాశి అప్పటి నుండి దేవుని ప్రసన్నత నుండి దూరమయ్యే భౌతిక మరణము అనే పాప శాప వరాన్ని పొందుకుంది.

అప్పటి నుండి సాతానుడు కాని దేవుళ్ళను, కాని మతాలను లోకమందు నింపడం ప్రారంభించాడు. కానీ నిన్ను ప్రేమించే ఒకే ఒక్క దేవుడు మాత్రం అక్కడే ఉన్నాడు. ఆయన నిన్ను నన్ను తన కుమారునిగాను, కుమార్తెగానూ రక్షించుకోవాలని ఆశపడుచున్నాడు.

నీవు ఒకటి అర్థం చేసుకోవాలని దేవుడు ఆశపడుచున్నాడు. ఎందుకంటే ఆయన స్వరూపమందు నీవు సృష్టించబడ్డావు. నీవు ప్రశస్తమైన ఒక విలువైన వాడవు. ఒక ఉద్దేశము చొప్పున ఒక ప్రణాళాకతో దేవుడు నిన్ను సృష్టించాడు. నిన్ను ప్రేమించుటకు సృష్టించాడు. అందును బట్టి నీవు కూడా ప్రేమించాలని ఆశపడుచున్నాడు. నీ జీవితము చాలా ప్రాముఖ్యమైనది. నీవు బంగారు నాణెము (Golden Coin) కానీ ఆ Coin కోల్పోయింది. ఆ నాణెము ఒక దుమ్ము ధూళి

మట్టిలో పడిపోయింది. ఆ నాణెము అందరి చేత త్రొక్కబడుతుంది. దాన్ని బట్టి విలువలేని నాణెముగా పరిస్థితిని బట్టి కనబడుతుంది. కానీ ముద్ర కలిగి ఉంది కాబట్టి ఆ నాణెమునకు విలువ ఉంది. ఇప్పుడు అది తీసుకొని శుభ్రపరిస్తే దాని పూర్వ విలువ తిరిగి పొందుకుంటుంది.

నీవు ఆ విలువైన నాణెము కానీ మానవరాశి పాపము వలన ఆ రీతిగా ఉంది. నీవు మట్టిలో పడిపోయిన, చీకటిలో పడిన అనుభవంలో ఉన్న ....... ఈ లోకంలో గాయపరచబడిన వాడివిగా ఉండవచ్చు విలువలేని వాడవుగా వుండవచ్చు కానీ నీవు ప్రశస్తమైన విలువైన వాడవనే దేవుడు చెప్తున్నాడు. దేవుని స్వరూపమందు ముద్రింపబడినవాడవు. ఈ లోకములో పాపముతో మట్టిలో పడిన నిన్ను పైకి లేపి శుద్ధిచేసి విలువైన వానిగా చేస్తూ, ఆయన్ని నీవు ప్రేమించాలని తన బిడ్డగా నిన్ను చేసుకొని నీ హృదయాన్ని నూతనమైనదిగా చేయాలని ఆశపడుచున్నాడు.

మానవరాశి పాపములో పడిపోయిన తర్వాత దేవుడు ఒక ప్రణాళికను కలిగి ఆ ప్రణాళిక చొప్పున నిన్ను ప్రేమించి నిన్ను రక్షించాలని ఆశపడుచున్నాడు.

వేల సంవత్సరములుగా దేవుడు ప్రవక్తలను పంపించాడు ఆ ప్రవక్తలందరూ ఇశ్రాయేలీయుల నుండి ఎన్నుకొనబడి ప్రవచించారు.
అదేమిటంటే! “రక్షకుడు వస్తున్నాడు” ఆ ప్రవచనాలు బైబిల్‌లో వ్రాయబడి ఉన్నాయి. గొప్ప ప్రవక్తలైన యెషయా, యిర్మీయా మరియు యెహెజ్కేయేలు దానియేలు చెప్పిన మాటలు “రక్షకుడు వస్తున్నాడు” పాపముల నుండి ఆయన తన ప్రజలను రక్షిస్తున్నాడు. ఎవరైతే ఆయన యందు విశ్వాసముంచుతారో వారందరూ విడిపించబడతారని, ఆయన నామమును పిలిచినవారు రక్షణ పొంది, పాపక్షమాపణ కలిగి నిత్యజీవమును స్వతంత్రించుకొని దేవుని బిడ్డగా మారతారు అని ప్రవచించారు.

ప్రవక్తయైన మోషేను కూడా దేవుడు లేవనెత్తాడు. పరిశుద్ధంగా జీవించడానికి మోషే కొన్ని ఆజ్ఞలు ఇశ్రాయేలీయులకు ఇచ్చాడు. పది ఆజ్ఞలు మరియు ఇతర ఆజ్ఞలతో ధర్మశాస్త్రాన్ని నియమించాడు. ఈ ధర్మశాస్త్రము ఏమి చెప్పిందంటే వేరొక దేవుడు లేడు ఒక్కడే నిజమైన దేవుడు ఎవరూ దొంగిలించకూడదు. అబద్ధమాడరాదు. నరహత్య చేయకూడదు అని దేవుని పరిశుద్ధతను చూపించింది. దేవుడు అసహించుకొనే వాటిని చేయవద్దని చెప్పింది ఎందుకంటే ఆయన పరిశుద్ధుడు మంచివాడు గనుక.

ఈ ధర్మశాస్త్రము ఏమాత్రము ప్రజలను రక్షించులేకపోయింది. ధర్మశాస్త్రము మంచిదే కానీ పాప శాపములో ప్రజలు నలిగిపోయారు. అబద్ధమాడరాదని ధర్మశాస్త్రం చెప్పింది కానీ ప్రజలు అబద్ధమాడటం ప్రారంభించారు.

దొంగిలించకూడదు నరహత్య చేయకూడదని ధర్మశాస్త్రం చెప్పింది కానీ ప్రజలు ఆగలేదు. ధర్మశాస్త్రం ప్రజలను రక్షించలేకపోయింది. ధర్మశాస్త్రం రక్షణ కొరకైతే కాదు కానీ ధర్మశాస్త్ర విధులను బట్టి మనకు రక్షకుడు అవసరమని చెప్తుంది.

ఈ రీతిగా వేల సంవత్సరములుగా దేవుడు ప్రవక్తలను పంపించాడు దానిని బైబిల్‌లో పేజీల కొద్ది వ్రాసారు. ఆ ప్రవక్తల సమాచారము ప్రకటన ఏమిటంటే "రక్షకుడు వస్తున్నాడు తన యందు విశ్వాసముంచు ప్రతివాడు పాపక్షమాపణ పొందుకొని రక్షింపబడతారని నిత్యజీవమును పొందుకొని రాణులుగా, రాజులుగా అట్టి స్వాస్థ్యమును దేవుని యందు పొందుకుంటారు అని చెప్పారు.

ఒకటి మనం బైబిల్‌లో దాగి ఉన్న మర్మాన్ని అర్థం చేసుకోవాలి. అది ఏమిటంటే దేవుడు త్రిత్వమైయున్నాడు. ఒక్కడే దేవుడు. ఆయనను మనము త్రియేక దేవుడు అని పిలుస్తున్నాము. నీవు ఆయన స్వరూపమందు ఉన్నావు గనుక త్రిత్వములో ఒక భాగమే త్రిత్వములో ఒకడివి. నీవు ఒక శరీరము, ఆత్మ, ప్రాణముగా ఉన్నావు నీలో ఆత్మ శాశ్వతమైనది, దేవుని స్వరూపమందు సృష్టింపబడినది. నీ ప్రాణము అనగా నీ మనస్సు, నీ చిత్తము, నీ భావమునకును, నీ శరీరము ఇతరులు చూచుటకు, వినుటకు, తాకుటకును నిర్ణయించబడ్డాయి. గనుక త్రిత్వంలో ఒక వ్యక్తివి. దేవుడు కూడా త్రిత్వము తండ్రీ, కుమార, పరిశుద్ధాత్మ అయి ఉన్న త్రియేక దేవుడు.

తండ్రి పరలోకములో నివాసిగా ఉండి, రెండవ భాగము వ్యక్తి కుమారునిగా ఈ భూమి మీదకు వచ్చి మనవలే నివసించి, కన్యక గర్భాన ఉదయించి రక్షించుటకు వచ్చాడు. తన పుట్టుక ఒక అద్భుతం మనలను రక్షించుటకు వచ్చాడు. ఆయనే రక్షకుడు, తన పేరు యేసుక్రీస్తు మూడవ వ్యక్తి పేరు పరిశుద్ధాత్మ, ఎప్పుడైతే యేసుక్రీస్తును వారి స్వంతరక్షకునిగా అంగీకరిస్తారో వారిలోకి పరిశుద్ధాత్ముడు వచ్చి నిత్యము నివసిస్తాడు. నీలో నివసించాలని దేవుడు ఆశపడుచున్నాడు ఎందుకంటే ఆయన మిమ్ములను ప్రేమిస్తున్నాడు.

ఇది ఏ రీతిగా జరిగింది; రెండు వేల సంవత్సరముల క్రితం గాబ్రియేలను దేవదూత ఇశ్రాయేలు జనాంగములో ఉన్న ఒక యవ్వనస్తురాలికి కనబడింది. ఆ స్త్రీ ప్రధానము చేయబడి వివాహానికి సిద్ధంగా ఉంది. ఆమె కన్యక దేవుని యందు బహు నమ్మకస్తురాలుగా జీవిస్తూ దేవుని ప్రేమను కలిగిన స్త్రీగా ఉన్నది ఆమె పేరు మరియ దూత ప్రత్యక్షమై ఆమెను ఎన్నుకొన్న రీతిని చెప్పి ఒక బిడ్డను కనునని చెప్పి పుట్టబోయే ఆ శిశువుకు యేసు అని పేరు పెట్టవలెనని చెప్పెను. ఈ శిశువు దేవుని కుమారుడు ఎందుకనగా తల్లియైన కన్యక గర్భాన ఉదయించెను తండ్రియైన దేవుని ద్వారా మాత్రమే రాజులకు రాజుగా ఉంటాడని ప్రవక్తలు చెప్పినట్లుగా ఈ

లోకంలోనికి వచ్చాడు. ఇది ఎలా సాధ్యమని మరియ అడిగిననూ పరిశుద్ధాత్మ వలన ఇది జరుగునని దూత చెప్పెను. తొమ్మిది నెలల తర్వాత ఆమె ఒక కుమారుని కని దూత చెప్పిన రీతిగా ఆ కుమారుని యేసు అను పేరు పెట్టెను.

మానవ శరీరంలోనే యేసు దేవునిగా ఉన్నాడు. త్రిత్వములో రెండవ భాగము మనకొరకు ఈ లోకంలోకి వచ్చియున్నాడు. రక్షకునిగా వుండటానికి పుట్టాడు. మరణమనే శాపము, పాపముల నుండి విడిపించుటకు వచ్చియున్నాడు. దేవుని పిల్లలుగా వుండాలని చేయుటకు వచ్చాడు. ఎందుకనగా ఆయన మనలను ఎంతో ప్రేమిస్తున్నాడు. ఎంతగానో పరిపూర్ణంగా ఇష్టపడుతున్నాడు.

దేవునికి నీవు తెలుసు, ఆయనకు నీ పేరు తెలుసు, నీ తల మీద ఎన్ని వెంట్రుకలు వున్నాయో ఆయనకు తెలుసు, శాశ్వతముగా నీవు ఆయన బిడ్డగా వుండాలని ఆశపడుచున్నాడు. యేసు పెరిగి పెద్దవాడై యుండగా ముప్పది సంవత్సరముల వయస్సులో ఆయన మీదకు పరలోకము నుండి పరిశుద్ధాత్మ దిగి వచ్చి శక్తిచేత నింపి ప్రజలందరూ చూస్తూ వుండగా ఒక స్వరముతో తండ్రియైన దేవుడు ఈలాగు చెప్పాడు.

" నీవు నా ప్రియ కుమారుడవు" ఆ సమయం నుండి తండ్రియైన దేవుని గురించి యేసుక్రీస్తు మాట్లాడటం ప్రారంభించాడు. దేవుడు అందరినీ ప్రేమించాడు. దేవుని రాజ్యము గురించి, పరలోకం గురించి చెప్పాడు. రోగులను, వ్యాధిగ్రస్తులను బాగుచేస్తాడు. అద్భుతాలు చేసాడు. మరణించిన వారిని తిరిగి లేపాడు. దురాత్మలో పారద్రోలాడు వారి పాపముల నుండి విడిపించాడు. పన్నెండు మందిని పిలిచాడు. ఈ పన్నెండు మంది ఆయనకు శిష్యులుగా వుండుటకు వెంబడించుటకు ఎన్నుకొన్నాడు.

ప్రవక్తలు చెప్పినట్లుగా రాబడిన రక్షకుడు తానేనని చెప్పాడు. నన్ను నమ్మినవాడు రక్షణపొందుతాడని చెప్పాడు. నా ద్వారానే తండ్రి యొద్దకు రాగలడని చెప్పాడు, వారికి పాపక్షమాపణ దొరుకుతుందని అట్టివారికి పరిశుద్ధాత్ముడు వచ్చి వారిని పరిశుద్ధులుగా చేసి వారి హృదయములో నివసించునని చెప్పాడు.

ఈ మూడు సంవత్సరాలలో యేసు అనేక మందిని స్వస్థపర్చాడు అద్భుతాలు చేసాడు. తద్వారా చాలా మంది జన సమూహములు ఆయనను వెంబడించాయి. పరిసయ్యులు, ధర్మశాస్త్ర ఉపదేశకులు యేసుయందు మత్సరపడినవారై యేసును నమ్మక, ధర్మశాస్త్ర విధులనే పట్టుకొన్నవారిగా మోషే ధర్మశాస్త్రమే మంచిదని నిలిచిపోయారు. యేసు ఎన్ని అద్భుతాలు చేసినను ఆయనే రక్షకుడని వారు విశ్వసించలేకపోయారు. ప్రవక్తలు చెప్పిన రక్షకుడు ఈ యేసేనని నమ్మకపోగా

తన ప్రభావమును చూచి అసూయపడి రక్షకునిగా ఆరాధించుటకు బదులుగా ఒక నేరస్తునివలే ఆయనను సిలువపైకి ఎక్కించి మరణించుటకు సిలువకు అప్పగించారు.

ఆ దినములలో ఇశ్రాయేలు ప్రదేశమంతయూ రోమా చక్రవర్తి ఆదీనములో ఉన్నది గనుక ధర్మశాస్త్ర మత పెద్దలు రోమా ప్రభుత్వానికి యేసును ఒక దోషిగా అప్పగించారు. ఏ దోషములేని నిరపరాధియైన యేసును ఆ ప్రభుత్వం మరణానికి అప్పగించగా, కొరడాలతో కొట్టి కఠినంగా శిక్షించి, సిలువపై సీలలతో వ్రేలాడదీసి చంపారు. ఈ సిలువ మరణం అనేది ఆ దినములలో అతి భయంకరమైన కిరాతకులకు మాత్రమే విధిస్తారు. యేసుక్రీస్తు చేసినది కేవలము ప్రేమ క్షమాగుణం, స్వస్థతలు మాత్రమే కానీ రోమా సామ్రాజ్యం యేసును సిలువ శ్రమలపాలు చేసింది. యేసు పాపములేని నిష్కల్మషమైన పరిశుద్ధుడు.

యేసు తనకు తాను శిక్షించటానికి ఎందుకు అనుమతించాడు? ఆయన దేవుడైతే దానిన ఆపగలగవచ్చు గదా? అవును ఆయన సిలువ యాగమవుటకే ఈ లోకంలోనికి వచ్చాడు. ఆయన మరణించడానికే ఈ లోకంలోనికి వచ్చాడు కేవలం పాపుల కొరకు చనిపోవడానికి వచ్చాడు ఇది ఆయన ప్రణాళిక

పాపము వలన వచ్చు జీతము మరణమని బైబిల్ చెప్తుంది. చెరసాలలో ఒక అతిభయంకరమైన నేరం పాపము చేయడం వలన వారికి విధించినట్లుగానే దేవుని ప్రసన్నత నుండి ఇది కూడా శాశ్వతమైన శిక్ష. దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు మనలను రక్షించాలని ఆశపడుచున్నాడు. దేవుడు న్యాయవంతుడై యున్నాడు. తన న్యాయ ప్రణాళిక చొప్పున ఆయన పాపమునకు శిక్షను విధిద్దామని అనుకున్నాడు. ఆ భారాన్ని తనపై వేసుకొని మనలను క్షమించి తనకు తాను అనగా త్రిత్వములలో రెండవ భాగమైన యేసు ఆ శిక్షను భరించి మన కొరకు చనిపోయాడు. ఆ శిక్షను సిలువలో మనకొరకు భరించాడు. తన రక్తము ధారలుగా చిందించబడేట్లుగా మనలను తన రక్తంచేత కడిగి పరిశుద్ధ పరచి అన్ని విధములుగా పరిపూర్ణులై ఉండునట్లుగా మన స్థానములో మృతి పొందాడు. ఆయన సిలువలో చనిపోయే ముందు చివరిగా పలికిన పదం .................. ఇది సమాప్తమైనది అది శుక్రవారం మధ్యాహ్నము రెండువేల సంవత్సరముల క్రితం

యేసుక్రీస్తు చనిపోయిన తర్వాత ఆయన మృత దేహాన్ని సిలువ నుండి దించి ఒక సమాధిలో పెట్టారు. ఆ సమాధి ఒక చిన్న గుహవలే ఉన్నది. ఆ సమాధిలో ఆ దేహమును పెట్టి గొప్పరాయిని దొర్లించి గట్టిగా బంధించేసారు. ఒకవైపు ఆ మత పెద్దలు, సాతానుడు చంపగలిగాము అనుకున్నారు. కానీ విజయమును పొందానని యేసు అనుకున్నాడు ఎందుకంటే మానవరాశి పాప తెరను చించివేసి నీతియావత్తును నెరవేర్చగలిగాడు.

ఆదివారము పెందలకడ ఒక అద్భుతమనేది సంభవించింది. దూత వచ్చి రాయిని దొర్లించగా యేసు నడుచుకుంటూ సమాధి బయటకు వచ్చాడు. తండ్రియైన దేవుడు మరణము నుండి లేపాడు లోకములోనికి పాపానికి ప్రాయచిత్తమును కలిగించాడు. యేసు మరణం తర్వాత శిష్యులకు కనబడి వారికి ఈ రీతిగా చెప్పాడు.

" భూలోకమందును పరలోకమందును నాకు సర్వాధికారము ఇవ్వబడింది". యేసు మనలను పాప బంధికానముల నుండి చీకటి, పాపము నుండి విడుదల కలిగించి సాతానుకి బానిసలుగా వున్న మనలను విడిపించి స్వతంత్రులనుగా చేసాడు. ఆయన ఎంత ప్రేమగలిగి యున్నాడో దీనిని బట్టి చెప్పవచ్చు. ఆయనను నమ్మి వెంబడించినట్లయితే ఇక మీదట బానిసలము కాక రాణులము, రాజసులము గల స్వాస్థ్యమును తిరిగి పొందుకుంటాము తిరిగి సంపాదించుకోగలం.

యేసుక్రీస్తు తన శిష్యులతో– "సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి"– ఈ కథ – సర్వసృష్టికి అని చెప్పాడు. – ఈ సువార్త" –ఇది నీవు నమ్మినట్లయితే నీవు రక్షణ పొందుకుంటావు ఆయనను ఎవరైతే నమ్ముతారో అట్టి వారికి రక్షణ, పాపక్షమాపణను దేవుడు అనుగ్రహించాడు. యేసు లేకుండా చనిపోయిన వారికి నిత్యరాజ్యము లేదు. యేసును నమ్మి చనిపోయిన వారికి నిత్యత్వము కలిగి వుంటుంది. యేసుని స్వంత రక్షకునిగా అంగీకరించిన వారు తప్పక మరణం తర్వాత పరలోకానికి వెళ్తారు. అంగీకరించని వారు దేవుని నుండి వేరై నరకానికి పడద్రోయబడతారు.

యేసు ఒక అద్భుతాన్ని విశదీకరించి చెప్పాడు – యేసుని స్వంత రక్షకునిగా అంగీకరిస్తే వెంటనే పరిశుద్ధాత్ముడు వారి హృదయములోనికి వచ్చి నివసిస్తాడు. పరిశుద్ధాత్ముడు వారి హృదయములోనికి వచ్చిన వెంటనే తిరిగి జన్మిస్తావు అప్పుడు క్రొత్త ఆత్మ, నూతన హృదయం, నూతనత్వం నీలో కలుగుతుంది. అప్పుడు నీవు దేవుని బిడ్డగా మారతావు. ఇక మీదట ప్రేమ, సంతోషము, క్రొత్త ఆనందముతో పరిశుద్ధతతో ఉంటావు ఎందుకంటే నీలోపల వేరొక ఆత్మ నివసిస్తుంది అదే పరిశుద్ధాత్మ దేవుని ఆత్మ ఎప్పుడూ హృదయముతో నివసిస్తుంది తన ప్రసన్నతను నీవు తెలుసుకొని, సర్వమును వినే వానివిగా వుంటావు, ఆయన నీలోపల ఉండి బోధిస్తూ, సహాయం చేస్తూ నడిపిస్తాడు.

యేసుక్రీస్తు తిరిగి లేచిన తర్వాత నలుబది దినములు వరకు ఉండి పరలోకమునకు వెళ్ళాడు. వెళ్ళి తండ్రియైన దేవుని కుడి పార్శ్వమందు నివసించాడు. ఆయన మన రక్షకునివలే ప్రభువువలే దేవుని కుడి పార్శ్వమందు ఉన్నాడు. మరల ఒకానొక దినమున తిరిగి వస్తాడని బైబిల్ చెప్తుంది. అప్పుడు తన శక్తిని తన

చిత్తమును రాజువలే భూమిమీద రాజ్యము ఏలతాడు. అప్పుడు ప్రతి మోకాలు వంగును, నమ్మిన వారందరూ ఆయనను రాజువలే ఆరాధిస్తారు. రాజుని ఇప్పుడే ఎరిగినట్లయితే ఆ రాజ్యములో రాకుమారునిగానూ లేదా రాకుమార్తెగానూ దేవుడు నిన్ను నియమిస్తాడు.

ఇప్పుడు యేసును పిలవాలని ఆశపడుచున్నావా? రక్షణ పొందాలని ఆశపడుచున్నావా? యేసుని విశ్వసించుటకు నీవు సిద్ధంగా వున్నావా? ఈ క్షణం నుండి దేవుని బిడ్డగా వుండాలని ఆశపడుచున్నావా? ఇప్పుడే ఈ ప్రార్థన చేయండి నోరు తెరచి ప్రార్థించండి మీరు రక్షణ పొందుతారు.

ప్రభువైన యేసు నరునిగా వచ్చిన నిన్ను దేవుడవని నమ్ముచున్నాను. నన్ను రక్షించుటకే ఈ లోకములోనికి వచ్చావు. నీవు దేవుని కుమారుడవని విశ్వసిస్తున్నాను. నన్ను రక్షించమని నిన్ను అడుగుచున్నాను. నా కోసం మరణించావని నమ్ముచున్నాను. నీ రక్తమును చిందించి నా పాపమును తుడచి వేసావని నమ్ముచున్నాను. నీవు నా రక్షకుడవు, యేసు నా హృదయములోనికి రండి నన్ను ఇప్పుడే నీ బిడ్డగా చేయండి. నీ పరిశుద్ధాత్మ నా హృదయములోనికి వచ్చి నివసించునట్లుగా చేయండి. ఇప్పుడే నీ బిడ్డగా మార్చి నడిపించండి. ఈ సమయం మొదలుకొని దేవుడు తండ్రిగా నన్ను ప్రేమించుటకు ఇష్టపడుచున్నాను. శాశ్వతమైన బహుమానమును నేను పొందాలని నిత్యజీవాన్ని అందుకోవాలని ఆశపడుచున్నాను. నా పాపముల నిమిత్తమైన పశ్చాత్తాపం పొందుకుంటున్నాను. యేసును నా స్వంత రక్షకునిగా అంగీకరిస్తూ యేసునామమున అడుగుచున్నాను. తండ్రీ! ఆమెన్!!

శుభాకాంక్షలు నీవు ఇప్పుడు దేవుని బిడ్డవు యేసు నీ హృదయములోనికి వచ్చాడు ఇప్పుడు నీవు రక్షించబడ్డావు.

ఇప్పుడు నీవేమి చేయాలి?

మీ దగ్గరలో ఏ సంఘమైన కనబడితే ఆ మందిరమునకు వెళ్ళుము. ఈ పుస్తకము ఇచ్చిన వ్యక్తులను పిలవండి బైబిల్ తీసుకొని చదవడం ప్రారంభించుము. ముఖ్యముగా క్రొత్త నిబంధన తీసుకొని చదవండి. క్రొత్త నిబంధనలో నివసించే వారమైయున్నాము. సంఘకాపరిని మరింతగా నీకు బోధించేటట్లు అడిగి తెలుసుకొని యేసును వెంబడించు మనము దేవుని కుటుంబమై యున్నాము ఒకరినొకరము ప్రేమను పంచుకొనే వారమై యున్నాము. ఆధ్యాత్మీకంగా ఎదగండి, శక్తిని పొందండి దేవుడు మిమ్ములను దీవించును గాక! ఆమెన్!!

**మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున మిమ్ములందరిని ప్రతి ఆదివారం సృష్టికర్త యేసుక్రీస్తు రాజ్యసువార్త ప్రార్థన మందిరమునకు ప్రేమతో ఆహ్వానిస్తున్నాము.**



ఓర్పు చేదుగానే ఉంటుంది. గాని ఫలితం మాత్రం ఎంతో మధురంగా ఉంటుంది.